# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: తెలంగాణ   సంపుటి : 1   సంచిక : 02   ఆదివారం 11-8-2024   పేజీలు : 4   వెల రూ.- 3



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954







## సెంటర్ విస్తరణకు

# జోయిటిస్ కంపెనీ సుముఖం

### గూగుల్ ప్రధాన కార్యాలయంలో సిఎం రేవంత్

### పలు అంశాలపై అధికారులతో చర్చ

హైదరాబాద్,ఆగస్టు10 **మన వెలుగు**

అమెరికాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం సందర్శించారు. ఆ సంస్థ ప్రతినిధులతో ఆయన చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై రేవంత్‌రెడ్డి చర్చలు జరిపినట్లు సీఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. గూగుల్ ప్రతినిధులు వారికి ఆహ్వానం పలికారు.సీఎం వెంట మంత్రి శ్రీధర్‌బాబు, ఐటీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు.

### తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటు



పరిశీలిస్తామన్న మంత్రి రామ్మోహన్ నాయుడు

## ప్రాజెక్టులు నిండుకోవడంతో

# ప్రభుత్వం అప్రమత్తం

### అన్నింటా జల విద్యుత్ ఉత్పత్తిని పెంచండి
### అధికారులతో డిప్యూటీ సిఎం భట్టి సమీక్ష



హైదరాబాద్,ఆగస్ట్10
**మన వెలుగు**

జల విద్యుత్ కేంద్రాల్లో గరిష్ఠ విద్యుత్ ఉత్పత్తికి చీఫ్ ఇంజినీర్లు చర్యలు చేపట్టాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాలతోపాటు పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నందున వీలైనంత ఎక్కువ ఉత్పత్తిపై థర్మల్, హైడల్ ప్రాజెక్టుల సీఈలు దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన థర్మల్, హైడల్ విద్యుత్ ఉత్పాదకతకు సంబంధించి మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ఆ శాఖల సీఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులకు

మిగతా 2లో



2లో

## యూ ట్యూబ్ మాజీ సిఇవో సుసాన్ మృతి

రెండేళ్లుగా క్యాన్సర్ పోరాడి మృత్యువాత
తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సుందర్ పిచాయ్

## గురుకుల విద్యార్థుల మరణాలపై

# బిఆర్ఎస్ ఆందోళన

### ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్న ఎమ్మెల్యే సంజయ్
### పేద పిల్లల ప్రాణాలంటే లెక్క లేదన్న ప్రవీణ్ కుమార్



హైదరాబాద్,ఆగస్ట్10 **మన వెలుగు**

గత ఏడు నెలల్లో ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో 36 మంది విద్యార్థులు చనిపోయారని, దాదాపు 500 మంది విద్యార్థులు ఈ ఏడు నెలల్లో ఫుడ్ పాయిజనింగ్ బారిన పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి భాషలో చెప్పాలంటే ఈ విద్యార్థుల మరణాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యలే అని చెప్పారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఇంతకు ముందు

మిగతా 2లో

## కెటిఆర్ జైలు కెళ్లడం ఖాయం



వివరాలు 02లో

- ఆ పని రేవంత్ చూసుకుంటారు
- బిఆర్ఎస్,బిజెపి విలీనం అంతా ట్రాష్
- బిఆర్ఎస్ ఔట్‌డేటెడ్ పార్టీ అన్న బండి

## వయనాడ్ బాధితులకు అండ



- క్షతగాత్రులకు మోడీ పరామర్శ
- ఏరియల్ సర్వే ద్వారా విలయ ప్రాంత వీక్షణం
- సిఎం పినరయ్‌తో కలసి సమీక్ష
- అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రధాని హామీ

వివరాలు 02లో

# త్వరలోనే తెల్ల రేషన్ కార్డుల జారీ

### మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం- విధివిధానాలపై కసరత్తు

హైదరాబాద్,ఆగస్ట్10 **మన వెలుగు**

ఏళ్లుగా తెల్ల రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రేషన్ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేసింది. అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఆ దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా ఇదే అంశంపై రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ భేటీ అయ్యింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఇతర మంత్రులు, సంబంధిత శాఖా అధికారులు హాజరయ్యారు.

మిగతా 2లో





### మాల్దీవుల పర్యటనలో విదేశాంగ మంత్రి జైశంకర్

అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుతో భేటీ

2లో

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు · తెలుగు దినపత్రిక
ఆదివారం 11 ఆగష్టు 2024

# గురుకుల విద్యార్థుల మరణాలపై బిఆర్ఎస్ ఆందోళన

(మొదటి పేజీ (తరువాయి)

మంచాన పడ్డ మన్యం అని వార్తలు చూసేవాళ్లం. కేసీఆర్ పదేండ్ల పాలనలో ఆ న్యూస్ కనబడకుండా పోయింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచాన పడ్డ గురుకుల విద్యార్థులు అని రోజు వార్తలు వస్తున్నాయి. విద్యార్థుల మరణాలపై మంత్రులు, అధికారుల నుంచి స్పందన లేదు. తన సొంత నియోజకవర్గంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ బారిన పడ్డారని, వారిలో ఇద్దరు మరణించారని తెలిపారు. ప్రభుత్వం వైపు నుంచి విచారణ కూడా జరగలేదు. రేవంత్ రెడ్డి భాషలో చెప్పాలంటే.. ఇది ప్రభుత్వ హత్య. బాధ్యతగల లీడర్‌గా నేను ఈ మాటలు మాట్లాడను. కానీ రేవంత్ ప్రతిపక్షంలో ఉంటే ఈ విధంగానే మాట్లాడేవారు అని సంజయ్ పేర్కొన్నారు. గురుకుల హాస్టళ్లలో నెలకొన్న పరిస్థితిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు

# తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటు

హైదరాబాద్,ఆగస్ట్10తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటును పరిశీలిస్తామని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. విమానాశ్రయాల భద్రతలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రయాణికులు సైతం విమానాశ్రయాల్లో తనిఖీలు, భద్రత పట్ల అవగాహన కలిగి ఉండి.. భద్రతా సిబ్బందికి సహకరించాలని కోరారు. చంద్రబాబు హయాంలోనే శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బీజం పడిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. అప్పుడు ఇంత భూమి ఎందుకు కేటాయించారని పలువురు విమర్శలు చేశారన్నారు.. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏవియేషన్ సెక్యూరిటీ కల్చర్ వీక్ నిర్వహించారు. కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు పాల్గొని మొక్కలు నాటారు. తల్లిపేరు మీద మొక్క నాటాలన్న ప్రధాని మోడీ సూచనలతో ప్రతి ఒక్కొ మొక్కలు నాటాలని అన్నారు. అనంతరం మాట్లాడుతూ.. చంద్రబాబు దూరదృష్టితోనే శంషాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కేంద్రమంత్రి సూచించారు.

# ట్రైనీ డాక్టర్‌పై దారుణం

## అవసరమైతే నిందితులను ఉరితీస్తాం: సీఎం మమతా




కోల్‌కతా, పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా ట్రైయినీ డాక్టర్ హత్యాచారం ఘటన తీవ్ర దుమారం రేపుతోంది. ఆసుప్రతిలోనే వైద్య విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడటం, ఆపై హత్య చేయడం తీవ్ర కలకలం సృష్టిస్తోంది. మరోవైపు బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ డాక్టర్లు ఆసుపత్రి ముందు నిరసనకు దిగారు.

తాజాగా ట్రైయినీ డాక్టర్ మరణంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం స్పందించారు. ఈ ఘటన దురదృష్టకరమని, వైద్యుల నిరసనలకు తాను మద్దతిస్తున్నట్లు చెప్పారు.

# సెంటర్ విస్తరణకు జోయిటిస్ కంపెనీ సుముఖం

(మొదటి పేజీ (తరువాయి)



ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జోయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లోని కెపాబులిటీ సెంటర్ విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ విస్తరణ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. హైదరాబాద్‌లో జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (అఓ ఖీ।లజీనిబిర ఖీ।టటా), మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు అధికారుల బృందంతో కంపెనీ ప్రతినిధులు సమావేశమ య్యారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని స్వాగతించారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశా లున్నాయని అన్నారు. హైదరాబా ద్‌ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్‌గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. వందలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్‌కు మరింత గుర్తింపు తెస్తుందని సీఎం అన్నారు. ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ అన్నారు. తమ కంపెనీ విస్తరణ జంతు ఆరోగ్యానికి సంబంధించి సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలకు ఉపయో గపడుతుందన్నారు. హైదరాబారద్‌లో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుం టామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపం చుకుంటామన్నారు. జోయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు.

జోయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్‌లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.

# ప్రాజెక్టులు నిండుకోవండతో ప్రభుత్వం అప్రమత్తం

(మొదటి పేజీ (తరువాయి)

సంబంధించి ప్రతిప్లాంట్‌లో కనీసం 17రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలు తీర్చేందుకు నిబద్ధతతో పని చేయాలని స్పష్టం చేశారు. పనిలో నిర్లక్ష్యం, అలసత్వాకి తావు లేదని హెచ్చరించారు. విద్యుత్ శాఖ అంటేనే ప్రజల కోసం నిరంతరం పనిచేసే శాఖ అని చెప్పుకొచ్చారు. 24/7 పని చేయాల్సిన అత్యవసర శాఖ అనే విషయాన్ని అధికారులు, సిబ్బంది గుర్తుపెట్టుకోవాలని హితవుపలికారు. విద్యుత్ ఉత్పత్తిలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని భట్టి విక్రమార్క అధికారులకు చెప్పారు. సకాలంలో నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే గతంలో శ్రీశైలం, జూరాల వంటి హైడల్ విద్యుత్ ప్రాజెక్టుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయని, తద్వారా ఏర్పడిన నష్టం గురించి అధికారులకు వివరించారు. ఇకపై నిర్ణయాలు తీసుకోవడంలో అలాంటి పరిస్థితి పునరావృతం కాకూడదని చెప్పారు. ఇందుకుగాను వారానికి ఒకసారి విద్యుత్ కేంద్రాల పరిస్థితి , ఉత్పాదకతకు సంబంధించిన నివేదికలు తనకు పంపాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ శాఖలో పని చేసే ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వినేందుకు, పరిష్కరించేందుకు తాను 24గంటలూ అందుబాటులో ఉంటానని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఒకవేళ తాను అందుబాటులో లేకుంటే సమస్యలను విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

ప్రాజెక్టులకు సంబంధించి సీఈలు నిర్లక్ష్యం వహించినట్లుగా ఉంటే రాతపూర్వకంగా వారి నుంచి వివరణ తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఉన్నతాధికారు లకు ఆదేశాలు జారీ చేశారు.

# యూ ట్యూబ్ మాజీ సిఇవో సుసాన్ మృతి

క్యాలిఫోర్నియా,ఆగస్ట్10యూట్యూబ్ మాజీ సీఈవో సుసాన్ వోజ్‌కికీ కన్నుమూశారు. ప్రస్తుతం ఆమె వయసు 56 ఏళ్లు. సుసాన్ మరణవార్తను ఆమె భర్త డెన్నిస్ ట్రోపర్ సోషల్ మీడియా ద్వారా ధృవీకరించారు. ఈ మేరకు భావోద్వేగ పోస్ట్ పెట్టారు. రెండేళ్లుగా ఊపిరితిత్తుల క్యాన్సర్ తో పోరాడుతున్నట్లు చెప్పారు. ఇవాళ కుటుంబాన్ని వదిలేసి తిరిగిరాని లోకానికి వెళ్లిపోయిందంటూ భావోద్వేగానికి గురయ్యారు. యూఎస్‌కు చెందిన సుసాన్ 2014 నుండి 2023 వరకు యూట్యూబ్ సీఈవోగా పనిచేసిన విషయం తెలిసిందే. అంతకు ముందు ఆమె గూగుల్‌లో పనిచేశారు. ఈ నేపథ్యంలో సుసాన్ మృతిపై గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# త్వరలోనే తెల్ల రేషన్ కార్డుల జారీ

(మొదటి పేజీ (తరువాయి)

రేషన్ కార్డుల జారీపై మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం నాడు కొత్త రేషన్ కార్డుల మంజూరీపై సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం భేటీకి చైర్మన్‌గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవహరించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ హాజరయ్యారు. తెల్లరేషన్ కార్డుల పంపిణీకి విధివిధానాలపై మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కూడిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై చర్చించింది. రాష్ట్రంలో అర్హులైన ప్రజలందరికీ తెల్ల రేషన్ కార్డు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వార్షిక ఆదాయం లక్షన్నర, మాగాణి 3.50 ఎకరాలు, చెలక 7.5 ఎకరాలు ప్రామాణికంగా తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రెండు లక్షలుగా నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో భూములను కాకుండా వార్షిక ఆదాయాన్ని ఆధారంగా రేషన్ కార్డు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీలో లబ్దిదారుల ఎంపికకు విధి విధానాల రూపకల్పనలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయను న్నట్లు మంత్రివర్గ ఉపసంఘం తెలిపిం ది. లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ, శాసన మండలి సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయిం చింది. వాందరికీ సమాచారం చేరేలా లేఖలు రాయాలని అధికారులను ఆదేశించింది మంత్రి వర్గ ఉపసంఘం. తెల్ల రేషన్ కార్డుల జారీ కోసం సక్సేనా కమిటీ సిఫారసుల పరిశీలించడం, దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో తెల్ల రేషన్ కార్డుల అర్హత ప్రమాణాలను పరిశీలించాలను అధికారు లను మంత్రులు ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో తెల్ల రేషన్ కార్డు ఉండి తెలంగాణలోనూ వైట్ రేషన్ కార్డు ఉంటే తీసివేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్ష వార్షిక ఆదాయం లేదా మాగాణి 3.50 ఎకరాలు, లేదా చెలక 7.5 ఎకరాల లోపు భూమి ఉన్నవారినే ఎంపిక చేయాలని ప్రతిపాదించారు. పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల గరిష్ట వార్షికాదాయం ఉన్న వారినే అర్హులుగా నిర్ణయించాలని సూచించారు. అన్ని పార్టీలు, ప్రజాప్రతినిధుల సలహాలు తీసుకోఎాలని ఉప సం ఘం నిర్ణయించింది. ఎంపీలు, ఎమ్మె ల్యేలకు లేఖలు రాసి సూచనలు తీసుకోవాలని నిర్ణయించింది. రెండు రాష్టాల్లో రేషన్ కార్డులున్న వారికి ఆప్షన్ ఇవ్వాలని ప్రతిపాదించింది. సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. సక్సేనా కమిటీ సిఫారసులను రేషన్ కార్డుల మంజూరుకు పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ప్రస్తుతం 89.96 లక్షల రేషన్ కార్డులుండగా.. పెండింగులో 10 లక్షల దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు.

# మాల్దీవుల పర్యటనలో విదేశాంగ మంత్రి జైశంకర్

న్యూఢిల్లీ,ఆగస్ట్10మాల్దీవుల పర్యటనలో ఉన్న భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్.. ఆ దేశ అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారిద్దరూ అనేక అంశాలపై చర్చలు జరిపారు. మూడు రోజులపర్యటనలో భాగంగా ఆగస్టు 11వరకు అక్కడే ఉండనున్న ఆయన.. ఇరు దేశాల ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. చివరిసారిగా 2023 జనవరిలో జైశంకర్ అక్కడ పర్యటించిన విషయం తెలిసిందే.భేటీకి సంబంధించి 'ఎక్స్'లో స్పందించిన జైశంకర్.. అధ్యక్షుడు . భారత ప్రధాని మోదీ తరఫున శుభాకాంక్షలు తెలియజేసినట్లు వివరించారుభారత్-మాల్దీవుల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయన్నారు.

# కెటిఆర్ జైలు కెళ్లడం ఖాయం

హైదరాబాద్,ఆగస్ట్10

మాజీ మంత్రి కేటీఆర్ కు జైలు తప్పదని, ఆయన చేసిన అరాచకాలు, అవినీతి అందరికీ తెలుసునని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ విలీనం వార్తలను ఆయన కొట్టి పారేశారు. బిఆర్ఎస్ పని అయిపోయిందని అన్నారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. కేటీఆర్ ను జైలుకు పంపే పనిని సీఎం రేవంత్ రెడ్డి చూసుకుంటారని చెప్పారు. తనతోపాటు ఎందరో బీజేపీ కార్యకర్తలను నాయకులను కేటీఆర్ జైల్లో వేసి హింసించారని దానిని తానింకా మర్చిపోలేదని అన్నారు. బీఆర్ఎస్ బీజేపీతో చర్చలు జరిపినట్టు వస్తున్నవి ఫేక్ న్యూస్ అని అన్నారు. బీఆర్ఎస్ ఓ ఔట్ డేటెడ్ పార్టీఅని అన్నారు. కవిత బెయిల్ కు బీజేపీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీకి ఏమైనా సంబంధం ఉందా..? అంటూ ప్రశ్నించారు. కోర్టు అంశాలను పార్టీతో ముడిపెట్టడం సరికా దని చెప్పారు. రాష్ట్రంలో నిజాయితీగా పనిచేసే ఐపీఎస్ లకు ఇప్పటికీ పోస్టింగ్ ఇవ్వకపోవడం విడ్డూరమన్నారు.

బిఆర్ఎస్ కొమ్ముకాసిన ఐఏఎస్ లకే మళ్లీ పోస్టింగులు ఇస్తునారని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు మధ్య పెద్దగా తేడా ఏమీలేదని, అతి తక్కువ టైంలో ప్రజా వ్యతిరేకత చురగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని బండి సంజయ్ అన్నారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని చెప్పారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీలే మా బ్రాండ్ అంబాసిడర్లని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడి కోసమే అమెరికా వెళ్లారనటం సరి కాదని బండి అన్నారు. రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరిం చాలని పేర్కొ న్నారు. ఇతర పార్టీలను చీల్చి లాభం పొం దాలనే ఆలోచన బీజేపీకి లేదన్నారు. కాంగ్రెస్ కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారని, అనేది వాళ్ల పై ఆధారపడి ఉంటుందని అన్నారు. అస దుద్దీన్ ఓ వైసీ ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# మాజీ మంత్రి కేటీఆర్ జైలుకెళ్లడం పక్కా

## - కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 10 : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను రేవంత్ రెడ్డి జైలులో వేస్తారనే నమ్మకం ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.
శనివారం హైదరాబాద్ బీజేపీ కార్యాలయంలో ఆ యన మీడియాతో చిట్ చాట్ చే శారు. ఇతర పార్టీలను చీల్చి ప్రయోజనం పొందాలనే ఉద్దేశ్యం తమకు లేదని ఆయన చెప్పారు. కవితకు బెయిల్ విషయం బీజేపీకి ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. బీఆర్ ఎస్ సర్కార్ అధికారంలో ఉన్న సమ యంలో తనతో పాటు అనేక మంది బీజేపీ కార్యకర్తలను హింసించా రన్నారు.

# 48 గంటల్లో కేసును చేదించి చోరీ చేసిన మొత్తం నగదును రికవరీ చేసిన పోలీసులు



విజయవాడ, ( మన వెలుగు ) ఆగస్టు 10 : విజయనగరం పట్టణం ప్రదీప్ నగర్ నివాసి అయిన బెహరా మంగా అను ఆమె తన సొంత పని నిమిత్తం బొబ్బిలి వెళ్తూ ఉండగా ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర ఆమె బ్యాగ్ లో ఉన్న 50వేల రూపాయలు నగదు మరియు అర తులం బంగారు శతమా నాల్ని గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసాం. దర్యాప్తులో భాగంగా ఈరోజు పై కేసులో ముద్దాయిలు అయిన ఎర్రసాని ఎర్రమ్మ,యుర్రుల సాయి కుమారీ, ఉయ్యాల దుర్గమ్మ మరియు ఒక జువెనైల్ (చట్టంతో ఘర్షణ పడ్డ బాలిక)ను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 50 వేల రూపాయలు నగదును అర తులం బంగారాన్ని స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్ తరలించడం జరిగింది. ముద్దాయి లంతా తాడేపల్లిగూడెం చెందినవారు. పై ముద్దాయిలు అందరూ కూడా రద్దీ ప్రదేశాలలో ప్రయాణికులు వలే నటించి ఆర్టీసీ బస్సుల వద్ద ఆటో స్టాండ్ ల వద్ద ప్రయాణికుల నగదు మరియు బంగారు నగలను తస్కరించడం జరుగుతుంది. కావున ప్రజలు తమ విలువైన వస్తువులను తీసుకొని వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుని రద్దీ ప్రదేశంలో ప్రయాణించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

# ఇన్నాళ్లు ఏం చేశారు.. ఇప్పుడు కూల్చితే ఎలా..?

- తెలంగాణలో యోగి సర్కార్ ను గుర్తుకు తెస్తున్నారు
- ఎంఐఎం ఎమ్మెల్యే మహమ్మద్ ముబీన్ వ్యాఖ్యలు
- కశంపేట పోలీస్ స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడిన ఎంఐఎం ఎమ్మెల్యే





హైదరాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 10 : ప్రభుత్వ స్థలాలు చెరువులు ఇండ్లను కట్టామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం అధికార సిబ్బంది అవి కడుతున్నప్పుడు ఏం చేశారని ఇప్పుడు ఎందుకు ఇండ్లను కూల్చాల్సి వచ్చిందని బహదూర్ పుర ఎమ్మెల్యే మహమ్మద్ ముబీన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హైదరాబాద్ లో పలుచోట్ల హైదరాబాద్లో ప్రభుత్వం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే మహమ్మద్ ముబీన్ వాటిని అడ్డుకునే ప్రయత్నం చేశారు దీంతో కాప్స్ పోలీసులు ఎమ్మెల్యే ముబీన్ ను రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలా పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా స్థానిక మీడియా ప్రతినిధులు ఎమ్మెల్యేతో మాట్లాడాలని కోరగా మొదట పోలీసులు నిరాకరించారు

మధ్యాహ్నం తర్వాత ఎమ్మెల్యేను పోలీసులు బయటికి పంపించారు దీంతో అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులతో ఎమ్మెల్యే ముబీన్ మాట్లాడుతూ.. ..తెలంగాణలో పరిస్థితులు చూస్తుంటే ఉత్తరప్రదేశ్ యోగి సర్కార్ లా ఉందని అన్నారు. దౌర్జన్యంగా ప్రభుత్వం ఇండ్లను కూల్చిందని ఆరోపించారు. గతంలో ఇండ్లను కడుతున్నప్పుడు సంబంధిత రెవెన్యూ, హెచ్ఎండిఏ, నీటిపారుదల శాఖ అధికారులు ఏం చేశారని ప్రశ్నిం చారు. ఇళ్లను శాశ్వతంగా కట్టుకున్న తర్వాత కూల్చే అధికారం ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సర్కార్ బాధితులకు నోటీసులు ఇవ్వకుండా నేరుగా ఇళ్లలోకి ప్రవేశించి అందులో నివసిస్తున్న వారిని బయటికి పంపించి ఇళ్లను కూల్చారని పేర్కొన్నారు. ఇది మంచి పద్ధతి కాదని ప్రభుత్వానికి హితవు పలికారు.

# గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పోలీస్ శాఖ తరపున వాలీబాల్ పోటీలు










మహబూబాబాద్,( మన వెలుగు ) ఆగస్టు 10 : మహబూబాబాద్ జిల్లా గూడూరు, కొత్తగూడ, గంగారం పోలీస్ స్టేషన్ పరిధిలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ తరపున మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ క్రీడాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ విచ్చేసి కొత్తగూడ ఏకలవ్య మోడల్ స్కూల్ లొ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టేజి పై జ్యోతిప్రజ్వలన చేశారు.అనంతరం ఏకలవ్య స్కూల్ విద్యార్థినిలా నృత్యప్రదర్శన తిలకించారు. అనంతరం వాలీబాల్ టీం సభ్యులను పరిచయం చేసుకొని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలలో క్రీడోత్సవంలో పాల్గొని టాస్ వేసి ఆట ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడా స్ఫూర్తి పెంపోందించుకోవాలని అన్నారు.మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ తరపున యువతకు క్రికెట్, వాలీబాల్ కిట్లను పంపిణి చేశామన్నారు.యువత గంజాయి లాంటి మత్తుపదార్థాలా బారిన పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు అన్నారు.త్వరలోనే నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళా నిర్వహించనున్నామని, అర్హత కలిగిన యువతి యువకులు పాల్గొనవచ్చు అని అన్నారు.మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ తరపున డ్రాయింగ్ కాంపిటీషన్ (చిత్రాలేకణం ) నిర్వహించడం జరుగుతుంది, ఈ పోటీలొ పాల్గొని తెలిపిన అంశాల పై స్కూల్ విద్యార్థులు చిత్రాలు వేసి దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లొ సమర్పించాలని అన్నారు. స్కూల్ విద్యార్థులు సైబర్ క్రైమ్, షీ టీమ్స్, నూతన చట్టలపై అవగాహనా కలిగి ఉండాలన్నారు.

# డెంగ్యూ బాధితునికి సకాలంలో ప్లేట్ లెట్స్ అందజేసిన రిజర్వ్ కానిస్టేబుల్ లు

**రక్తదాతలకు అభినందన- ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**





కామారెడ్డి, ( మన వెలుగు ) ఆగస్టు 10 : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ వైద్యశాలలో డెంగ్యూ వ్యాధితో బాధప డుతున్న పాల్వంచ గ్రామానికి చెందిన కిరణ్ కు అత్యవసరంగా ఓపెన్ ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం కావడంతో రిజర్వుడ్ పోలీస్ కానిస్టేబుల్ కామారెడ్డికి చెందిన హరీష్, నవీన్ కుమార్ లు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సకాలంలో ప్లేట్ లెట్స్ ను అందజేయడం జరిగిందని రక్త దానానికి ముందుకు వచ్చిన రక్తదాతలు హరీష్ నవీన్ కుమార్ ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరపున అభినందనలు తెలియజేశారు. ప్లేట్ లెట్స్ దానం పట్ల ఉన్న అపోహలను విడనాడి ముందుకు రావాలన్నారు.ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా డెంగ్యూ కేసులు పెరగడం జరుగుతుందని దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# నాన్న ఉంటే పోలీస్ అయ్యేదాన్ని

## - గుడుంబా మహమ్మారి వల్లే మా నాన్న కనుమరుగయ్యాడు
## - ఆర్థిక భారం తో చదువు కు దూరం అవుతున్న



మహబూబాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 10 : పోలీస్ శాఖ గుడుంబా నిర్మూలన కార్యక్రమం చేపట్టి గుడుంబా రహిత గ్రామాలుగా తీర్చిదిద్ధలని అవగాహనా కార్యక్రమం చేపడుతుంటే వారికి మద్దతుగా మనందరం వారికి మద్దతుగా నిలుద్దామని చిన్నారి తెలిపింది .మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో రైతు వేదికలో గుడుంబా బాధితులకు పోలీసు చేయుత కార్యక్రమం నిర్వహించగా గంగారం మండలం కోమట్ల గూడెం గ్రామానికి చెందిన ఒక వితంతు తన కూతుర్ని తీసుకొని కార్యక్రమానికి రాగా ఎస్పి రామ్నాథ్ కేక న్ ఆ పాపం చూసి చిన్న వయసులో నే తండ్రి కోల్పోయావ్ అంటూ భుజం తట్టాడు నువ్వు చదువుకోవాలని పోలీసులు నీకు సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చారు. భోజన సమయంలో ఆ పాప పక్కన కూర్చోబెట్టుకొని ముచ్చడించారు. ఆ పాప ధైర్యంగా నేను పోలీసులు అవుతానని మా గ్రామాల్లో గుడుంబా నివారణ చేస్తానని గుడుంబా వల్ల నాలాంటి చిన్న పిల్లలు చదువులకు దూరమై బిక్షాటన చేస్తున్నారని పాప కంటతడి పెట్టింది.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
ఆదివారం 11 ఆగష్టు 2024

# భవిష్యత్తులో మరిన్ని ప్రమాదకర కరోనా వేరియంట్స్




- **డబ్ల్యూహెచ్ఓ హెచ్చరిక**
- **84 దేశాల్లో కరోనా పాజిటివిటీ రేటు పెరుగుతోందన్న డబ్ల్యూహెచ్ఓ అధికారి**
- **ఐరోపాలో ఈ రేటు 20 శాతానికిపైనే ఉందని హెచ్చరిక**
- **కరోనా ప్రమాదం ఎక్కువగా ఉన్న వారు టీకా తీసుకోవాలని సూచన**

హైదరాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 10 : కరోనా మరుగున పడిందన్న అలసత్వంతో ఉన్న వారికి ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజాగా కీలక హెచ్చరిక చేసింది. 84 దేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నట్టు తెలిపింది. మరిన్ని ప్రమాదకర వేరియంట్లు ఉనికిలోకి వచ్చే అవకాశం కూడా ఉందని హెచ్చరించింది. కొవిడ్ ఇప్పటికీ మన మధ్యలోనే ఉంది. పలు దేశాల్లో వ్యాప్తిలో ఉంది. 84 దేశాల్లో కరోనా టెస్టుల్లో పాజిటివ్ ఫలితాల శాతం పెరుగుతున్నట్టు మా సర్వేలో తేలింది. ప్రపంచవ్యాప్తంగా సగటు పాజిటివిటీ 10 శాతంగా ఉన్నప్పటికీ ఐరోపాలో ఇది 20 శాతానికి పైనే ఉంది. గత కొన్ని వారాలుగా పలు దేశాల్లో కొవిడ్ కేసులు పెరిగాయి, ఒలింపిక్స్‌లో కనీసం 40 శాతం మంది క్రీడాకారులు కరోనా టెస్టుల్లో పాజిటివ్‌గా తేలారు అని డబ్ల్యూహెచ్ఓ అంటు వ్యాధుల నిపుణురాలు డా. వాన్ ఖెర్కోవ్ పేర్కొన్నారు. కరోనా బారిన పడే అవకాశాలు తగ్గేలా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని డా. ఖెర్కోవ్ సూచించారు.

కరోనా సోకే అవకాశం ఎక్కువగా ఉన్న వారు టీకా తీసుకోవాలని సూచించారు. అయితే, టీకా తయారీదారుల సంఖ్య తగ్గడంతో కరోనా వ్యాక్సిన్ లభ్యత కొంత తగ్గిందని ఆమె అన్నారు. కానీ, కొవిడ్ టీకా అవసరం ఇప్పటికీ ఉందని ఆమె స్పష్టం చేశారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన ముదిరాజ్ సంఘ నాయకులు.



హుస్నాబాద్, ( మన వెలుగు ) ఆగస్టు 10 :హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ముదిరాజుల సమగ్ర కుల సంఘ భవన సముదాయానికి 5 ఎకరాల స్థలం కేటాయించాలని నియోజక వర్గ ముదిరాజు కుల సంఘ నాయకులు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిశారు. కొత్తకొండ దేవస్థానములో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. నియోజక వర్గములో పెద్ద సామాజిక వర్గమైన ముదిరాజుల అవసరాల కోసం, అభివృద్ధి కోసం ఆదరణ చూపాలని కోరారు. పోతారం గ్రామ శివారులో సర్వే నంబర్ 54 లో గల 5 ఎకరాల ప్రభుత్వ భూమిని సంఘ భవన సముదాయానికి కేటాయించాలని గత ప్రభుత్వ హాయములోనే ప్రతిపాదనలు పంపడమైనది. ఎన్నికల కోడ్ తదితర కారణాల వల్ల కేటాయింపు జరుగక పెండింగులో ఉంది. ముదిరాజ్ విద్యార్థుల వసతి గృహం, చేపల మార్కెటింగ్, కల్యాణ మండపం, పెద్దమ్మ గుడితో కూడిన సమగ్ర ముదిరాజు సంఘ భవన సముదాయానికి కేటాయించాలని కోరారు. మంత్రి స్థల కేటాయింపులో చొరవ చూపాలని, తదంతరం సంఘ భవనానికి కావాల్సిన నిధులు కేటాయించాలని సంఘ నాయకులు విన్నవించగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, సిద్దిపేట జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పని జరిగేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. నియోజక వర్గములో ముదిరాజుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని, గత మాసములో కూడా హుస్నాబాద్ పట్టణ ముదిరాజు భవన రీడింగ్ రూమ్ నిర్మాణానికి 50 లక్షలు మంజూరు చేయించానని అన్నారు.

నియోజక వర్గంలోని మత్స పారిశ్రామిక సహకార సంఘ భవనాలకు కూడా నిధులు కేటాయిస్తానన్నారు. మంత్రి హామీ పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్, పెంద్యాల ఐలయ్య, పొన్నబోయిన శ్రీనివాస్, పొన్నం మల్లయ్య, దొంతరబోయిన శ్రీనివాస్, జనవేణి శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వేముల శ్రీనివాస్, గట్టు ప్రశాంత్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కాశ బోయిన రవి, పులికాసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో మరణించిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలి

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుష్పాల లింబాద్రి**



మెట్ పల్లి రూరల్, ( మన వెలుగు ) ఆగస్టు 10 : మెట్ పల్లి మండలం పెద్దపూర్ గురుకుల పాఠశాలలో మరణించిన విద్యార్థులకు నష్టపరిహారం 25 లక్షలు ఇవ్వాలి బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది పుష్పాల లింబాద్రి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతూ పెద్దపూర్ గురుకులంలో మరణించిన ఇద్దరి విద్యార్థులకు 25 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు పెద్దాపూర్ గురుకులంలోనే కాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ హాస్టల్లో

వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికీ మూత్రశాలలు మరియు పరిసర ప్రాంతాల్లో క్లీనింగ్ లేక పాములు మరియు విష పురుగులు తిరుగుతున్నాయని ప్రతి హాస్టల్లో వార్డన్ లను అధికంగా నియమించి విద్యార్థులను కాపాడాలని మరియు నాణ్యతమైన భోజన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు జిల్లా కలెక్టర్ గారు అత్యవసరంగా నిధులు వెచ్చించి హాస్టల్లో సౌకర్యాలు కల్పించాలని కోరారు విద్యార్థుల తల్లిదండ్రులతో మరియు విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి భయం తొలగించేటట్లు ఏర్పాటు చేయాలని కోరారు

## చిన్నారులపై వీధి కుక్కల దాడి



సిద్దిపేట, ( మన వెలుగు ) ఆగ స్టు 10 : సిద్దిపేట జిల్లా దౌల్తా బాద్ మండల పరిధిలోని గోవిందాపూర్ గ్రామంలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది గ్రామస్తుల వివరాలు ప్రకారం ...రెండవ శనివారం పాఠశాలకు సెలవు ఉం డడంతో విద్యార్థులు ఆడుకుం టున్న క్రమంలో వీధి కుక్కలు గ్రామానికి చెందిన మేకల మనస్వి, ప్రావీణ్య, జయ ముగ్గురిపై ఒకేసారి దాడి చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా గ్రామాలలో కుక్కల బీభత్సం రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ఇకనైనా అధికార యంత్రం చర్యలు తీసుకొని కుక్కల బారి నుండి పిల్లలను కాపాడాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న వ్యక్తి అరెస్ట్

- **వాహనాలు కొన్న ఇద్దరు నిందితుల అరెస్ట్**
- **6 లక్షల విలువ గల 20 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**
- **నిందితుల వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**





జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 10 : జగిత్యాల జిల్లా పరిధిలోని మెట్ పల్లి, కోరుట్ల, జగిత్యాల టౌన్, గొల్లపల్లి మరియు నిజామాబాద్ జిల్లా పరిధిలోని ఆర్మూర్, కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో గత కొంతకాలంగా హండిల్ లాక్ వేయని ద్విచక్రవాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగను మరియు దొంగ సొత్తును కొన్న మరో ఇద్దరు నిందితులని అరెస్ట్ చేసిన మెట్ పల్లి పోలీసులు. వీరి నుండి 20 ద్విచక్రవాహనాలను (వాటి విలువ ఆరు లక్షల రూపాయలు) పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు నిజామాబాదు జిల్లా ఏర్గట్ల మండలం, గుమ్మిర్యాల గ్రామానికి చెందినా నిందితుడు (ఏ-1) మన్నే లక్ష్మన్,తండ్రి పోశెట్టి, వయస్సు 45,నాయకపోడ్ అనే వ్యక్తి గతంలో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేసుకుని జీవించేవాడు, ఈ క్రమంలో ఒక ప్రమాదంలో అతని కాలు విరగడంతో డ్రైవర్ వృత్తి మానేసి, ఖాళీగా తిరుగుతూ మద్యానికి, జల్సాలకు అలవాటు పడి, సులువుగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశ్యంతో ఏదైనా దొంగతనాలు చేయాలని, అలా దొంగతనం చేసిన సొత్తుని అమ్మటం ద్వార వచ్చే డబ్బుతో జల్సాలు చేయాలనీ నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో హండిల్ లాక్ వేయని బైక్ ల దొంగతనం అయితే సులువుగా ఉంటుందని అనుకుని బైక్ లని దొంగతనం చేయడానికి నిర్ణయించు కున్నాడు. ఇందుకుగాను ముఖ్యంగా సాయంత్రం సమయం లో చీకటి పడినాక జన సంచారం ఎక్కువగా ఉండే మార్కెట్ ఏరియా, హాస్పిటల్స్ ముందు, బస్సు స్టాండ్స్ వద్ద, మరియు వివిధ షాప్ ల ముందు ద్విచక్రవాహనదారులు హడావిడిలో వారి వాహనాలకి హండిల్ లాక్ వేయకుండా మరిచిపోయిన బైక్ లే లక్ష్యంగా ద్విచక్రవాహనాలను దొంగతనం చేయాలనీ నిర్ణయించుకున్నాడు. ఇందుకుగాను నిందితుడు(ఏ1) ముందుగ వివిధ రకాల మోటార్ సైకిల్ లకి సంబందించిన తాళం చేవిలని సేకరించి వాటి సహాయంతో మోటార్ సైకిల్ చోరిలకి పాల్పడేవాడు.ఈ విధంగా గత సంవత్సర%శీ% నుండి నుండి నిందితుడు (ఏ1) జగిత్యాల మరియు నిజామాబాద్ జిల్లాలలో మొత్తం (20) ద్విచక్రవాహనాలు చోరికి పాల్పడ్డాడు. ఈ విధంగా దొంగతనం చేసిన ద్విచక్ర వాహనాలని నిందితుడు (ఏ1) నిర్మల్ జిల్లా, మమడ మండలం, పొంకల్ గ్రామానికి చెందినా, నిందితుడు(ఏ2) మొహమ్మద్ మోసిన్, తండ్రి ఇక్బాల్, వయస్సు 27, మరియు నిందితుడు(ఏ3) అబ్దుల్ రషీద్, తండ్రి ఖాదిర్, వయస్సు 26, అనువారికి చెరో (10) ద్విచక్రవాహనాలని ఒక్కో ద్విచక్ర వాహనాన్ని 8,000 నుండి 10,000/- రూపాయల చొప్పున అమ్మి వచ్చిన డబ్బులని తన జల్సాలకి ఖర్చు చేసేవాడు. నిందితులు (ఏ2) మరియు (ఏ3) లు నిందితుడు (ఏ1) వారికీ అమ్మిన ద్విచక్రవాహనాలు దొంగ సొత్తు అని తెలిసికూడా వాటిని నిందితుడు తక్కువ ధరకు కొని వాటిని గ్రామంలోని అమాయక ప్రజలకి ఎక్కువ ధరకి అమ్ముకునే వారు మరియు ఎవరైనా ద్విచక్రవాహనాల పేపర్స్ అడిగితే వారికీ రేపు ఇస్తాము, మాపు ఇస్తాము అని మబ్య పెట్టి తప్పించుకుని తిరిగేవారు.గత కొంత కాలంగా జరుగుతున్న ద్విచక్రవాహనాల చోరిలపై ప్రజల నుండి వచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు ప్రత్యేకంగా దృష్టిసారించి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, మెట్ పల్లి డీఎస్పీ ఉమా మహేశ్వర్ రావు పర్యవేక్షణలో, మెట్ పల్లి సిఐ శ్రీ నిరంజన్ రెడ్డి, మెట్ పల్లి ఎస్సై చిరంజీవి తన సిబ్బంది అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఉపయోగిం చుకుంటూ, ప్రత్యేక బృందాలు గా ఏర్పడి నిందితుని కోసం వెతుకుతుండగా శనివారం మెట్ పల్లిలోని వెంకటరావుపేట్ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పద స్థితిలో ఒక ద్విచక్రవాహనం పైన వస్తున్న నిందితున్ని(ఏ1) ను పట్టుకొని విచారించగా నిందితుడు ఇదివరకు పాల్పడిన ద్విచక్రవాహనాల చోరిలని అంగీకరించాడు. నిందితుడు ఇచ్చిన సమాచారంతో మిగతా నిందితులు ఏ2,ఏ3 లను మరియు దొంగ సొత్తు(ద్విచక్ర వాహనాలు) కొన్న వారిని అరెస్ట్ చేయడంతో పాటు చోరికి పాల్పడిన 20 ద్విచక్రవాహనాలని రికవరీ చేసినట్లు తెలిపారు.

## జర్నలిస్టుల దీక్షకు సంఘీభావంగా తెలిపిన జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు




జగిత్యాల, ( మన వెలుగు ) ఆగస్టు 10 : జగిత్యాల జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని గత 8 రోజులుగా చేస్తున్నటువంటి దీక్షకు సంఘీభావం తెలిపిన జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఇన్ని రోజులు గడుస్తున్నా ఈ ప్రభుత్వానికి తెలంగాణ లోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించడం చాలా చిన్న విషయమైనా పట్టించు కోవడం లేదని, ఇలాగే కొనసాగితే గనక మేము ఈ యొక్క దీక్షలు నిరంతరంగా కొనసాగిస్తామని ఈ ప్రభుత్వానికి మాయొక్క డిమాండ్ చేయుచున్నాము. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, జర్నలిస్టుల పోరాటం న్యాయపర మైనదని, వారి డిమాండ్ నెరవేరేదాకా జర్నలిస్టులకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అలిశెట్టి ఈశ్వరయ్య, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్,

బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి సంక్షేమ సంఘం రాయికల్ పట్టణ అధ్యక్షుడు సామల్ల సతీష్, బిసి సంక్షేమ సంఘం రాయికల్ పట్టణ ఉపాధ్యక్షుడు తునికి నాగరాజు, కత్తురోజు విజయ్ కుమార్, ఎండి అమీనొద్దీన్, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, ముద్దం గంగారెడ్డి బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- **స్వచ్ఛత పరిశుభ్రత పాటించాలి**
- **తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల ఆకస్మిక తనిఖీలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే**
- **హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్**




వేములవాడ, ( మన వెలుగు ) ఆగస్టు 10 : విద్యార్థులకు నిత్యం నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. వేములవాడ సమీపంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల ను ప్రభుత్వ విప్, కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా విద్యార్థులతో మాట్లాడారు. విద్యాలయం లో వసతులు, పాఠ్యాంశాల బోధన పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనాలకు వినియోగించే కూరగాయలు, వస్తువులను, సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. విద్యాలయం లో స్వచ్ఛత.. పరిశుభ్రత పాటించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు.